RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 351 పేజీలు - 08 సోమవారం 10 నవంబర్ 2025

## పాస్‌వర్డులతో జాగ్రత్త!..

**సులభంగా ఉంటే సైబర్ మోసాలకు అవకాశం**

**2025లో వాడిన వాటిలో సులువైనవే ఎక్కువ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 9:** ఆన్‌లైన్ అకౌంట్ పాస్‌వర్డు చాలా క్లిష్టంగా ఎవరూ ఊహించని విధంగా ఉండా లని సైబర్ క్రైమ్ విభాగాలు హెచ్చరిస్తుంటాయి. అయితే ఓ తాజా అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2025లో ప్రజలు అత్యధికంగా 123456, అడ్మిన్, పాస్‌వర్డ్, ఇండియాఏ123 వంటి పాస్‌వర్డులను ఉపయోగించారు. దాదాపు 200 కోట్ల ఖాతాలకు చెందిన పాస్‌వర్డులు సులభంగా హ్యాకింగ్‌కు గురయ్యే రీతిలో ఉన్నట్లు కంపేరిటెక్ పరిశోధకులు వెల్లడించారు.




## పవన్ కల్యాణ్‌కు సెల్యూట్ చేసిన
# కుంకీ ఏనుగులు

**చిత్తూరు జిల్లా పలమనేరులో పర్యటించిన పవన్ కళ్యాణ్**

**కుంకీ ఏనుగుల శిక్షణా శిబిరాన్ని సందర్శన**

**ఏనుగులకు స్వయంగా ఆహారం అందించిన డిప్యూటీ సీఎం**





**తొలి అక్షరం/చిత్తూరు నవంబర్ 09:-** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆదివారం ఆయన చిత్తూరు జిల్లా, పలమనేరులోని కుంకీ ఏనుగుల శిక్షణా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిబిరంలోని ఏనుగులతో ప్రత్యేకంగా గడిపారు. వాటికి స్వయంగా ఆహారం అందించి, గజరాజుల నుంచి మిగతా2లో...

## మోదీ సామ్రాజ్యంపై
# మా పోరాటం

**- బ్రిటిషర్లపై గాంధీజీ చేసిన యుద్ధం లాంటిదే: ప్రియాంక గాంధీ**





**తొలి అక్షరం/బీహార్ నవంబర్ 09:-** ప్రధాని నరేంద్ర మోదీ సామ్రాజ్యంపై తమ పార్టీ చేస్తున్న పోరాటం ఒకప్పుడు మహాత్మా గాంధీ బ్రిటిషర్లపై చేసిన స్వాతంత్ర్య సంగ్రామం లాంటిదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం సీమాంచల్ ప్రాంతంలోని కతిహార్, పూర్నియా, బరారీలలో నిర్వహిం చిన సభల్లో ఆమె ప్రసంగించారు. ప్రధాని మోదీ 'కట్టా' (నాటు తుపాకీ) వంటి పదాలు వాడటంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఒకవైపు అహింసకు మిగతా2లో...

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

**పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ**

**బీహార్ ఎన్నికల వ్యూహాలపై చర్చించిన నేతలు**



**తొలి అక్షరం/బీహార్ నవంబర్ 09:-** ఎన్డీయే తరపున బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాట్నాలో సమా వేశమయ్యారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్ప డింది. ఇది కేవలం మర్యాదపూర్వక సమావేశమేనని లోకేశ్ వెల్ల డిం చారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా పం చుకున్నారు.బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచార బాధ్యతలు మిగతా2లో...

## బీహార్ ఎన్నికల ప్రచారానికి తెర..

**122 నియోజక వర్గాలకు రేపు పోలింగ్**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ: నవంబర్ 09:-** బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండవ దశ ఎన్నికల ప్రచార ఘట్టం ఆదివారం సాయంత్రం ముగిసింది. ఈ దశ పోలింగ్ మంగళవారం జరగనుండగా శుక్రవారం ఫలితాలు వెలువడనున్నాయి. 20 జిల్లాల వ్యాప్తంగా 122 నియోజకవర్గాలలో ఓటింగ్ జరగనున్నది. రెండవ దశలో మొత్తం 1,302 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 136 మంది(దాదాపు 10 శాతం) మిగతా2లో...

## కేటీఆర్ జీవితంలో
# అధికారం అనే రేఖ లేదు

**- శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది: సీఎం రేవంత్ రెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్ నవంబర్ 09:-** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్ జాతకంలో అధికార యోగం అనే రేఖే లేదని, ఆయన దశ బాగోలేనప్పుడు తండ్రి కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం ఉండదని ఎద్దేవా చేశారు. పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ మిగతా2లో...





## న్యాయం అందరికీ
# దక్కే హక్కు..

**- సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్**

## పథకాలు రద్దు చేయడానికి
# నీ అబ్బ సొమ్మా..?

**- రేవంత్ రెడ్డిని నిలదీసిన కేటీఆర్**



**తొలి అక్షరం/హైదరాబాద్ నవంబర్ 09:-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేయడానికి అది ఏమైనా నీ అయ్య సొమ్మా..? నీ అబ్బ సొమ్మా..? అని కేటీఆర్ నిలదీశారు. ప్రజల సొమ్మును ప్రజలకు ఇవ్వకపోతే రేవంత్ రెడ్డి గల్లాపట్టి యూసుఫ్‌గూడ నడి బజార్లకు గుంజి మీ పైసలు ఇప్పించే జిమ్మేదారి మాది అని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా యూసుఫ్‌గూడలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కొంత మంది ఆకురౌడీలు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని బెదిరిస్తున్నారాట. గెలవ్వక ముందు ఇన్ని నకరాలు ఇస్తున్నారు.. పొరపాటున గెలిస్తే ఈ నేరచరిత్ర వారు మనల్ని బతకనిస్తారా..? భర్తను కోల్పోయిన మాగంటి సునీతను ఓడగొట్టేందుకు మిగతా2లో...

## బిల్ గేట్స్ సహకారంతో
# వైద్య సేవలు

**● పేదల కోసమే సంజీవిని.. ● ఇంటి వద్దనే చికిత్స: సీఎం చంద్రబాబు**

**తొలి అక్షరం/గుంటూరు:నవంబర్ 09:** "బిల్ గేట్స్ సహకారంతో 'సంజీవిని' పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. రోగులకు ఇంటి వద్దనే చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గుంటూరు జిల్లా పెదకాకానిలో శంకర్ కంటి ఆసుపత్రి నూతన భవనం, సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రతి మనిషికి ఆరోగ్యం.. ప్రభుత్వ ప్రధమ ప్రాధాన్యత. నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రులతో భాగస్వామ్యం చేస్తోంది" అని సీఎం తెలిపారు.కంచి కామకోటి మిగతా2లో...



## శ్రీశైలం వెళ్తుండగా
# కారు దగ్ధం

**- తృటిలో ప్రాణాలతో బయటపడ్డ హైదరాబాద్ కుటుంబం**



# మోదీ సామ్రాజ్యంపై మా పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీక అయిన 'వందే మాతరం' అంటూనే, మరోవైపు తన పదవి గౌరవానికి భంగం కలిగించేలా ప్రధాని మాట్లాడుతున్నారు. ఇది ఆయన హోదాకు తగదు" అని ప్రియాంక విమర్శించారు. బీహార్‌లోని ప్రస్తుత దుస్థితికి ఎన్డీయే ప్రభుత్వమే కారణమని ప్రియాంక ఆరోపించా రు. "రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్లే యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీని తప్పుగా అమలు చేయడం వల్ల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కుప్పకూలిపోయి ఉద్యోగాలు లేకుండా పోయాయి" అని ఆమె అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రధాని మోదీ తన ఇద్దరు కార్పొరేట్ మిత్రులకు కట్టబెడుతున్నారని ఆమె ఆరోపించారు."70 ఏళ్ల కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడే ఎన్డీయే నేతలు ఒకటి గుర్తుంచుకోవాలి. దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వాలే" అని ప్రియాంక స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు మహిళలకు రూ.10,000 ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇది వారికి లంచం ఇవ్వడమేనని ఆమె విమర్శించారు. "కార్పొరేట్ సంస్థల రుణాలను మాఫీ చేస్తున్నారు, కానీ పేదలు మాత్రం తమ పిల్లల చదువుల కోసం తీసుకున్న అప్పులకు జీవితాంతం వడ్డీలు కడుతూనే ఉన్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.దేశ ప్రజలు బీజేపీ, దాని మిత్రపక్షాలపై విసిగిపోయారని, అందుకే అధికారంలో నిలిచేందుకు ఆ పార్టీ ఎన్నికల అక్రమాలకు పాల్పడుతోందని ప్రియాంక ఆరోపించారు. బీహార్‌లో ఏకంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని ఆమె సంచలన ఆరోపణ చేశారు. ఈ 'ఓట్ల దొంగతనం'లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధులకు కూడా భాగస్వామ్యం ఉందని, ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్నందుకు ప్రజలు వారిని కూడా జవాబుదారీ చేస్తారని హెచ్చరించారు.ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో ఎన్డీయే భారీగా నష్టపోయిందని, విపక్ష కూటమి 75 నుంచి 80 స్థానాలు గెలుచుకోబోతోందని ధీమా వ్యక్తం చేశారు. చాలా మంది బీజేపీ అభ్యర్థులు ఓటమి పాలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే 'పుష్ప' సినిమాలోని శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేశారని ఆరోపించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా ఏ రంగంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించలేదు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? కానీ మా ప్రభుత్వం కాళేశ్వరం లేకుండానే రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి చేసి చూపించింది" అని తెలిపారు. కల్వకుర్తి, ఎస్-ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, ప్రజలకు ఉపయోగపడని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం వంటి భవనాలు మాత్రమే నిర్మించారని విమర్శించారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ పథకాన్నీ రద్దు చేయలేదని, వాటిని కొనసాగిస్తూనే కొత్త హామీలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రాష్ట్ర గీతం వంటి హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని, ఎవరూ సాహసించని కులగణనను ప్రారంభించామని గర్వంగా చెప్పారు.రాష్ట్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కూడా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమని, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలించేం దుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపిం చారు. సెమీ కండక్టర్ కంపెనీ తరలింపునకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించినా, కేంద్రం ఎందుకు దర్యాప్తు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ తెచ్చుకుంటే దేశం మొత్తం గెలిచినట్లేనని సవాల్ విసిరారు. "రాసిపెట్టుకోండి.. తెలంగాణలో మరో 8 ఏళ్ల పాటు మా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు, 2029 జూన్‌లో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు వస్తాయి. 2034 జూన్ వరకు మేమే పాలిస్తాం" అని రేవంత్ రెడ్డి పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు

# శ్రీశైలం వెళ్తుండగా కారు దగ్ధం

● తృటిలో ప్రాణాలతో

బయటపడ్డ హైదరాబాద్ కుటుంబం

**తొలి అక్షరం/నాగర్‌కర్నూల్ నవంబర్ 09:-** శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్తున్న భక్తులు పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. వారు ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అది పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, కృష్ణగిరి (ఈగలపెంట) సమీపంలో చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న వారంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని చిక్కడపల్లికి చెందిన ఆకుల ప్రణవ్‌కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో శ్రీశైలం బయలుదేరారు. ఆయనతో పాటు భార్య, కుటుంబ సభ్యులు జయశ్రీ, తేజశ్రీ, శ్రీవల్లి, వాంగ్మయి ఉన్నారు. వారి వాహనం కృష్ణగిరి గ్రామ సమీపానికి రాగానే ఇంజిన్ నుంచి పొగలు రావడం మొదలైంది.దీన్ని గమనించిన ప్రణవ్‌కుమార్ వెంటనే అప్రమత్తమై కారును రోడ్డు పక్కన ఆపి, కుటుంబ సభ్యులందరినీ కిందకు దించేశారు. వారు కిందకు దిగిన కొద్దిసేపటికే కారు నుంచి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. చూస్తుండగానే కారు పూర్తిగా కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. డ్రైవర్ అప్రమత్తత వల్లే పెను ప్రమాదం తప్పిందని ఎస్సై జయన్న తెలిపారు.

# న్యాయం అందరికీ దక్కే హక్కు..:

## సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 09:** న్యాయం అనేది కొద్ది మందికి మాత్రమే దక్కే ప్రత్యేకాధికారం కాదని, అది అందరికీ దక్కే హక్కని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. సమాజంలోని అంచులలో నిలబడి ఉన్న చివరి వ్యక్తికి కూడా న్యాయం వెలుగు చేరేలా చూడటం న్యాయమూర్తులు, న్యాయవాదుల విధి అని ఆయన నొక్కి చెప్పారు. మీరు ఒక్క రోజు ఏదైనా గ్రామాన్నో, జైలునో సందర్శించి అక్కడి వారితో మాట్లాడండి.అప్పటి వరకు ఎవరూ తమ వద్దకు రాని, బాధలో ఉన్న ఆ వ్యక్తుల జీవితాన్ని మీ మాటలు మార్చేసే అవకాశం ఉందని ఆయన అన్నారు. అందరికీ న్యాయ సహాయం, న్యాయం అందుబాటులోకి తీసుకురావడంలో శాసనసభ, కార్య నిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఉమ్మడి బాధ్యత ఉందన్న విషయాన్ని ప్రధాని మోదీ ఈ సభకు హాజరు కావడం పునరుద్ఘాటిస్తున్నదని సీజేఐ అన్నారు.**న్యాయం పొందడం వివేకవంతమైన హక్కు** న్యాయం పొందే అవకాశం అనే భావన ఒక నిర్జీవమైన, కల్పిత సిద్ధాంతం కాదని, అది నిరంతరం సంరక్షించాల్సిన సంస్థాగత బలం, వృత్తి నైపుణ్యం, కరుణతో కూడిన సంబంధాల ద్వారా పోషించాల్సిన ఒక వివేకవంతమైన హక్కు అని ఈ నెలలో భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సూర్య కాంత్ అన్నారు.'న్యాయాన్ని అందించే విధానాన్ని పటిష్ఠం చేయడం' అనే జాతీయ సదస్సు ముగింపు సమావేశంలోప్రసంగిస్తూ న్యాయ సహాయ విభాగం (నల్సా) చేపట్టిన కొత్త కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ వ్యవస్థ వ్యక్తిగతంగా, తరచుగా, విభిన్నంగా జరిగే న్యాయ ప్రతినిధిత్వ విధానాన్ని వదిలి బాధ్యతాయుతమైన రక్షణ వ్యవస్థ వైపు మార్పుకు సూచిక అని అన్నారు.

# బిల్ గేట్స్ సహకారంతో వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)

పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆశీస్సులతో నడుస్తున్న ఈ ఆసుపత్రి పేదలకు ఉచిత కంటి చికిత్స అందించడంలో విశేష సేవలు అందిస్తోందని ముఖ్య మంత్రి ప్రశంసించారు.అసుపత్రి ప్రాంగణాన్ని సందర్శించిన చంద్రబాబు, నూతన సూపర్ స్పెషాలిటీ విభాగంలో లభ్యమయ్యే లేజర్ చికిత్సలు, రెటినా సర్జరీలు, కార్నియా ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అధునాతన సౌకర్యాలను పరిశీలించారు. 100 పడకల సామర్థ్యంతో రూపొందిన ఈ భవనం రోజుకు వందలాది మంది రోగులకు సేవలందించగలదని పేర్కొన్నారు.శంకర్ ఐ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం 30,000 కంటి పరీక్షలు, సర్జరీలు నిర్వహించడమే కాకుండా ఐ బ్యాంక్ ద్వారా కార్నియా దానాలను ప్రోత్సహించడం అభినందనీయమని ముఖ్యమంత్రి ప్రశంసించారు. జగద్గురు శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ, ఫౌండర్ , మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఆర్.వి. రమణి, కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర రావు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, కలెక్టర్ తమీం అల్సరియా, ఆసుపత్రి డైరెక్టర్లు మురళీకృష్ణ, జెకె రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ 'సైబర్ సింబా'



**తొలి అక్షరం/హైదరాబాద్ నవంబర్ 09:-** సైబర్ నేరగాళ్లు సృష్టించే ఉచ్చులో చిక్కుకుని అమాయక ప్రజలు ఏటా వేల కోట్లు నష్టపోతున్నారు. ఒక్క తెలంగాణలోనే లక్షల సంఖ్యలో సైబర్ నేరాలు నమోదవ ుతుండగా, ఆర్థిక, మానసిక నష్టాలను ఎదుర్కొంటున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.ఈ నేపథ్యం లో, పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అప్రమత్తత పెంచేందుకు హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రత్యేక అవగాహన డ్రైవ్‌ను ప్రారంభించారు. భాగంగా సిటీ కమిషనర్ వి.సి. సజ్జనార్ , తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి కలిసి "జాగృత హైదరాబాద్ - సురక్షిత హైదరాబాద్" పేరుతో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా 'సైబర్ సింబా' లోగో, క్యూ.ఆర్. కోడ్ ను ఆవిష్కరించారు. ఈ 'సైబర్ సింబా' లోగో డిజిటల్ విజిలెన్స్ కు ప్రతీకగా నిలుస్తుందని వారు తెలిపారు.అలాగే, ఈ అవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్సాహభరిత వాలంటీర్లకు సైబర్ సింబా బ్యాడ్జ్‌లును అందజేశారు.ప్రతి ఇంట్లో ఒక 'సైబర్ సింబా' ఉండేలా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ఒక డిజిటల్ రక్షకుడిగా మారేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. డిజిటల్ ప్రపంచంలో భద్రత పట్ల అలసత్వం వీడి, సైబర్ భద్రతను రోజువారీ అలవాటుగా మార్చుకుందాం అని ప్రజలకు పిలుపునిచ్చారు.అక్టోబర్‌లోనే 55 మంది కేవలం అక్టోబర్ నెలలోనే హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 55 మంది నిందితులను అరెస్టు చేసి, బాధితులకు రూ.62,34,4 46/- భారీ మొత్తాన్ని రిఫండ్ చేశారు.అరెస్టు చేసిన నిందితుల వద్ద 61 బ్యాంక్ ఖాతాలు గుర్తించగా, వాటి ద్వారా దాదాపు రూ.107 కోట్లు విలువైన లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది.ఈ నిందితులు దేశవ్యాప్తంగా 136 సైబర్ క్రైమ్ కేసుల్లో పాల్గొన్నట్లు బయటపడింది. వాటిలో 45 కేసులు తెలంగాణ రాష్ట్రంలో నమోదయ్యాయి. హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు చేసిన ఈ ఆపరేషన్ దేశవ్యాప్తంగా సైబర్ నేరాలపై గట్టి దెబ్బగా నిలిచింది.

# పవన్ కల్యాణ్‌కు సెల్యూట్ చేసిన కుంకీ ఏనుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఆశీర్వాదం తీసుకున్నారు.పవన్ పర్యటన సందర్భంగా, కుంకీ ఏనుగులతో పరేడ్ నిర్వహించారు. కుంకీ ఏనుగులు పవన్ కు సెల్యూట్ చేశాయి. పవన్ కూడా గజరాజుల నుంచి వందనం స్వీకరించి, వాటికి అభివాదం చేశారు. కాగా, పవన్ కుంకీ శిబిరంలోని ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అటవీ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. కుంకీ ఏనుగుల సంరక్షణ, శిక్షణ, వాటి బాగోగుల కోసం తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల దాడులను నివారించేందుకు కుంకీ ఏనుగులను వినియోగిస్తున్న తీరు, వాటికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు శిబిరం పనితీరును, తాము చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి పవన్ కల్యాణ్‌కు వివరించారు. రాష్ట్రంలో అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేసినట్లు సమాచారం. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కల్యా నేరుగా ఏనుగుల శిబిరాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. "గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బీజేపీ గెలుపులో ప్రధాన్ గారు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందిస్తాను" అని లోకేశ్ పేర్కొన్నారు.బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఏ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బీహార్ ఎన్నికల ప్రచారానికి తెర..

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు ఉండగా 45,399 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరగనున్నది. రెండవ దశలో పోలింగ్ జరగనున్న 122 స్థానాలు బీహార్‌లోని మధ్య, పశ్చిమ, ఉత్తర ప్రాంతాల్లో ఉన్నాయి.బీజేపీకి సంప్రదాయకంగా తిర్హుత్, సారణ్, ఉత్తర మిథిలాంచల్ ప్రాంతాలలో గట్టి పట్టు ఉంది. బీజేపీ మిత్రపక్షమైన జేడీయూకు భాగల్‌పూర్ ప్రాంతంలో మంచి ఆదరణ ఉంది. ఇక విపక్ష మహాఘట్‌బంధన్‌కు మగధ్ ప్రాంతంలో బలమైన పునాది ఉంది. ఈ ప్రాంతం పరిధిలో గయ, ఔరంగాబాద్, నావడ, జెహనాబాద్, అర్వాల్ ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఏమాత్రం పలుకుబడి లేని కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల బలంపైనే ఆధారపడింది.

# పథకాలు రద్దు చేయడానికి నీ అబ్బ సొమ్మా..?

(మొదటి పేజీ తరువాయి)

అనేక ప్రయత్నాలు చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఇప్పటి వరకు 250 కోట్లు ఖర్చు పెట్టిండడు. షేక్ పేటలో 6 వేలు, యూసుఫ్‌గూడలో 5 వేలు, ఎర్రగడ్డలో 4 వేలు, బోరబండలో 6 వేలు ఇంటింటికి పంపుతున్నా డు. గమ్మత్తు ఏంటంటే ఈ డబ్బుల్లో కూడా కిందిస్థాయి నేతలు కమీషన్లు కొట్టి 2 వేలు ఇచ్చారట. ఈ పైసలు నాలుగు రోజుల్లో అయిపో తాయి.. వీటి కోసం ఆలోచించొద్దు.. మీ జీవితం గురించి ఆలోచించండి అని కేటీఆర్ సూచించారు.కాంగ్రెస్ ఓడిపోతుందని సర్వేల్లో తేలేసరికి 14 మంది మంత్రులు తిరుగుతున్నారు. సీఎం కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నడు.. ఇవాళ మీట్ ది ప్రెస్ పెట్టి ఆయన ఫ్రస్టేషన్ అంతా తీసుకుంటుండు. జూబ్లీహిల్స్‌లో గెలిచినా, ఓడినా 2034 దాకా ఆయనే సీఎం అట. రాసిపెట్టుకోండి కాంగ్రెస్ ఉంటంది అంటుండు. నువ్వు గుర్తు పెట్టుకో రేవంత్ రెడ్డి.. నవంబర్ 14న జూబ్లీహిల్స్ కొట్టే దెబ్బతో నీకు ఏమైతదో, నీ కుర్చీ ఉంటదో, ఊడిపోతదో యాదిపెట్టుకో. రేవంత్ రెడ్డి ఇచ్చే నాలుగు వేలు, ఆరు వేలకు ఆశపడితే మీరే మోసపోతరు గోస పడుతరు. రెండేండ్ల కింద మోసపోయాం.. ఇప్పటికే అవస్థలు పడుతున్నాం. కుక్కర్లు పంచుతున్నారట. చీరలు పంచుతున్నారట. పైసలు పంచుతున్నారట.. ప్రభుత్వాన్ని నడిపితే సీదా కొట్లాడు.. ఆ దమ్ము లేదు.. దిగజారి పోయి మాట్లాడుతున్నడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# అభివృద్ధి కోసం చంద్రబాబు, వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం: రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్ నవంబర్ 09:-** తెలంగాణ అభివృద్ధికి ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవలంభించిన విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వారి హయాంలో ఐటీ, ఫార్మా రంగాలకు విశేష ప్రాధాన్యం దక్కిందని గుర్తుచేశారు. ఐటీ రంగానికి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వేసిన పునాది హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయని రేవంత్ రెడ్డి చెప్పారు. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే కారణం గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలేనని అన్నారు. అభివృద్ధిలోనే కాదు.. సంక్షేమంలోనూ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తమ ముద్ర వేశారని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయన్నారు.గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు హైదరాబాద్ లో ఏర్పాటయ్యాయని చెప్పారు. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం నగరానికే వచ్చాయని, ప్రపంచాన్ని శాసించే చాలా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. 2004-2014 మధ్య అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు.

# సిరిపాటి కుటుంబంలో రిసెప్షన్ సందడి

**• వధూవరులను ఆశీర్వదించిన తుర్పాటి అంజయ్య, తొలిఅక్షరం దినపత్రిక జర్నలిస్ట్ పస్తం సాంబ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 9:** సిరిపాటి కుటుంబంలో వివాహ బంధంతో ఒక్కటైన నూతన జంట రిసెప్షన్ వేడుక తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.సిరిపాటి లక్ష్మణ్ పెద్ద కుమారుడు సిరిపాటి ముఖేష్ పెద్ద కుమార్తె వివాహం అనంతరం ఏర్పాటు చేసిన ఈ రిసెప్షన్ కార్యక్రమానికి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ శుభవేడుకకు ముఖ్య అతిథులుగా తుర్పాటి అంజయ్య మరియు 'తొలి అక్షరం' దినపత్రిక జర్నలిస్ట్ పస్తం సాంబ హాజరయ్యారు. వారు నూతన వధూవరులను వేదికపై ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.సిరిపాటి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు అంతా కలిసి ఈ వేడుకలో పాల్గొని నూతన జంట పట్ల తమ ఆనందాన్ని, ప్రేమను వ్యక్తపరిచారు. అతిథులందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# 250 జంటలతో సత్యనారాయణ వ్రతం

**• వాసవి మాత ఆలయం ఆధ్వర్యంలో మహన్నదానం వేలాది మంది భక్తులు హాజరు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 9:** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తొర్రూర్ పట్టణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కోలాహలంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా, వాసవి మాత దేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి ఉసిరి తోట వద్ద భారీ ఎత్తున సామూహిక సత్యనారాయణ వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు చాలువది సత్యనారాయణ మాట్లాడుతూ. కార్తీక మాసం యొక్క విశిష్టతను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది 250 మందికి పైగా జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. వ్రతంలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు లభిస్తాయని ఆకాంక్షించారు.దాతల సహకారంతో మహన్నదానం.వ్రతాల అనంతరం, దైవ దర్శనానికి వచ్చిన భక్తుల కోసం దాతల సహకారంతో 1500 మందికి సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల విజయవంతానికి వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదురాల నవీన్ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొద్దుటూరి గౌరీ శంకర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదురాల నవీన్ కుమార్, చాంబర్ అధ్యక్షుడు మచ్చ సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు బిజ్జాల అనిల్ కుమార్, ఉప్పల నాగేశ్వరరావు, శ్రీనివాస్ రాము, రాంబాబు శంకర్, వెంకటేశ్వర్లు, ప్రతాపం వెంకటేశ్వర్లు మరియు ఇతర ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

**• జూబ్లీహిల్స్‌లో వినూత్న రీతులో ఎన్నికల ప్రచారం**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 9:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారాలు బాగా ఆదివారంమోతి నగర్,కార్మిక నగర్,రహమత్ నగర్,బోరబండ,యూసఫ్ గూడలో విస్తృతంగా వినూత్నంగా శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అందరి మన్నలను పొందుతు, తెలంగాణ వాదానికి గుండెకాయ లాంటి జానపద గేయాలు డప్పు కళాకారుల నృత్యాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అరాచకాలను ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారాన్ని నిర్వహించారు. కేవలం రెండు సంవత్సరాల రేవంత్ పాలనలో అందిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలన్న సంకల్పంతో అమలు చేస్తున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం ఉద్యోగల భర్తీ, ప్రభుత్వ పాఠశాలలకు గురుకులాల అభివృద్ధి, రైతులకు రైతు భరోసా ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాల పై ఇంటింట తిరుగుతూ ఓటర్లకు వివరించారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామపంచాయతీ నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో అరాచకాలు ,దోపిడీలు జరిగాయని ప్రజల అవసరాలను మరిచి అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు.జూబ్లీహిల్స్ పేరుకు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది అని అన్నారు..గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ కి వేటు వేశారని ఎలాంటి అభివృద్ధి జరిగిందో చూశారని ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీ స్థానికుడు నవీన్ యాదవ్ గారికి చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధి అంటే ఏమిటో చూడాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులకు సేవా తరుణి ఆధ్వర్యంలో సామాగ్రి అందజేత





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 9:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ హంటర్ రోడ్డులోని ముంపు ప్రాంతానికి గురైన బిఆర్ నగర్ కాలనీకి చెందిన వరద బాధితులకు రూ.38 వేల విలువగల బియ్యం, నిత్యవసర సరుకులు,చీరలు, టవల్స్, దుప్పట్లు, జ్యూట్ బ్యాగ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, డిసిటి లయన్ చల్లా రఘునాథ రెడ్డి, డిసిఎస్ఎస్ లయన్ మార్గం ప్రభాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల కలిగే ఇలాంటి నష్టాలు చాలా బాధాకరమని,కానీ అవి మన చేతుల్లో లేనివి కాబట్టి ధైర్యంగా ముందుకు అడుగు వేస్తూ జీవన విధానాన్ని కొనసాగించాలని తెలియజేశారు.సిడబ్ల్యూసి చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి బాదిత కుటుంబాల మహిళలకు కుట్టు మిషన్ మరియు మగ్గం వర్క్ లాంటివి నేర్పించే ప్రయత్నం చేస్తానని,అందుకు రఘునాథ రెడ్డి ,మార్గం ప్రభాకర్ సహకరిస్తానని తెలిపారు. బాధితులు మాట్లాడుతూ పూట తినడానికి తిండి లేని పరిస్థితిలో మాకు సహాయం చేయడం ఆనందంగా ఉందని, సహాయం చేసిన సేవా తరుణి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ ఉమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు






**తొలి అక్షరం/గణపురం (నవంబర్ 10):** భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారి జన్మదిన వేడుకలు గణపురం మండలంలో ఉత్సాహంగా జరిగాయి.ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, అలాగే కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గండ్ర సత్యనారాయణ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు.మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ం "ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు గండ్ర సత్యనారాయణ రావు గారి నాయకత్వంలో భూపాలపల్లి అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశించింది. ఆయన ఆరోగ్యంగా, సుదీర్ఘంగా ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు.

# శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రతిష్టాపన మహోత్సవ కరపత్రికలు ఆవిష్కరణ



**తొలి అక్షరం/గణపురం(నవంబర్10):** గణపురం మండల కేంద్రంలోని చారిత్రక వైభవం కలిగిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వేదమంత్రాలతో పూజలు నిరహించిన, అనంతరం ఈనెల 14,15,16 తేదీల్లో జరగబోయే గణపతి, నవగ్రహ, శివలింగ, నందీశ్వర, అష్టబలిపీఠాల ప్రతిష్టాపన మహోత్సవంకు సంబంధించిన కరపత్రికలను గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ం "ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ దివ్య కార్యక్రమాన్ని తిలకించాలని మనవి చేస్తున్నాం," అన్నారు.అలాగే... "ఈనెల 16వ తేదీన ప్రతిష్టాపన అనంతరం ఆలయం గోపురంపై ప్రతిష్ఠించిన సుదర్శన చక్రానికి శతకలశ కుంభాభిషేకం నిర్వహించబోతున్నామని ఇది శతాబ్దంలో ఒక్కసారి జరిగే పుణ్యకార్యం. ఈ సందర్భంగా వేదమంత్రోచ్చారణల మధ్య అర్చనలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించబడతాయని భక్తులు ఈ అపూర్వమైన క్షణాన్ని ప్రత్యక్షంగా దర్శించగలరు," అని తెల్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూల శ్రీనివాస్ గౌడ్, మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, పాండవుల భద్రయ్య, దయ్యాల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి, బూర రాజగోపాల్, మోటపోతుల శివశంకర్ గౌడ్, గోరంట్ల రాజన్న గుప్తా, బత్తిని శివశంకర్ గౌడ్, సూర్యదేవర కార్తీక్, వైనాల వెంకటేశ్వర్లు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ అడిక్షన్: 25 ఏళ్ల తర్వాత ఇలా ఉంటారట..!!




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 09:** ఇటీవల ఫోన్ అడిక్షన్ పెరిగిపోతోంది.రోజంతా రీల్స్ చూస్తూ యువత గడుపుతోంది. ఎటూ కదలకుండా, కేవలం ఫోన్లో మునిగిపోయే వారు 2050 నాటికి ఎలా ఉంటారో ఊహిస్తూ స్టెప్ ట్రాకింగ్ యాప్ వివార్డు (WeWard) ఓ ఫొటో షేర్ చేసింది. వెన్నెముక వంగిపోయి, జుట్టు రాలిపోయి, వృద్ధాప్యం ముందే రావడం, ముఖంపై డార్క్ సర్కిల్స్, ఊబకాయం వంటివి వస్తాయని హెచ్చరించింది. పలు ఆరోగ్య సంస్థల నుంచి సేకరించిన సమాచారంతో 'సామ్(Sam)'అనే మోడల్ను రూపొందించింది..!!


# చలమల్ల శ్రీనివాస్ కుటుంబానికి సిరిపురం బిజెపి గ్రామ శాఖ తరుపున ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 9:** ఇటీవల కాలంలో చల్లమల్ల శ్రీనివాస్ ఆకస్మికంగా మరణించిన వార్త తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఈ దురదృష్టకర సందర్భంలో,కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సానుభూతి తెలియజేస్తు కుటుంబ సభ్యులకు బిజెపి కార్యకర్తలు అభిమానులు పోగుచేసిన 43100/-రూపాయల నగదును బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ళ సంజీవరెడ్డి మునిపంపుల మాజీ ఎంపీటీసీ,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ రామన్నపేట కన్నెకంటి వెంకటేశ్వరాచారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మీనారాయణ,రాపోలు విశ్వనాథం,బడుగు యాదగిరి(అద్వానీ),గుంటోజు కృష్ణమాచారి,అప్పం మురళి,పొట్టబత్తుల వెంకటేష్,అందె నాగమల్లేశ్వరరావు,చల్లమల్ల మల్లేష్,చలమల్ల సత్యనారాయణ, చలమల్ల గణేష్,చలమల్ల నరేష్,తుమ్మోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల అంశంపై పాల్వంచ కార్టూన్..






**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 9:** బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల వద్ద తీవ్రంగా ఉన్న కుక్కల సమస్యకు పరిష్కారం చూపుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సందర్భంగా మరో సమస్యను ( కోతులు ) కూడా ఎత్తి చూపుతూ రామన్నపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, కవి, ఉపాధ్యాయుడు, కార్టూనిస్టు పాల్వంచ హరికిషన్ వేసిన కార్టూన్ ఆలోచింపజేసేదిగా ఉంది. ముఖ్యమైన ప్రాంతాలైన బడులు, బస్టాండులు, రైల్వేస్టేషన్లు, ఆట సలాలు తదితర జనావాస ప్రాంతాలలో కుక్కలను, నిబంధనల ప్రకారం కట్టడి చేయాలని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలకు ఆర్డర్ వేయడం మంచి నిర్ణయమని హరికిషన్ అన్నారు. అదే విధంగా తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో కుక్కల సమస్యతో పాటు కోతుల సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆ సమస్యకు కూడా నిబందనల ప్రకారం పరిష్కారం చూపాలని ఈ వ్యంగ్య చిత్రం ద్వారా కోరుతున్నానని సహృదయంతో కోర్టులు ప్రభుత్వాలు తగిన నిర్ణయం తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణలో ఇది కూడా సముచితమైన అంశంగా చూడాలని హరికిషన్ కోరారు. పాల్వంచ హరికిషన్ కవి, కార్టూనిస్టు రామన్నపేట

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి అరుణాచలం ప్రసాదం అందచేత

**- అందిచిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 09:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన కాంగ్రెసు జిల్లా నాయకులు అరుణాచలం శివస్వామీని దర్శించుకునీ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారు ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యని మర్యాద పూర్వకంగా కలసి అరుణాచలం శివస్వామి వారి ప్రసాదం అందచేసినారు.

# లింగ సమానత్వంపైన ఒకరోజు అవగాహన కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 09:** యాదాద్రి ఆత్మకూరు (ఎం)మండలంలోని రాయిపల్లి సర్వేపల్లి తిమ్మాపురం గ్రామ ప్రజలకు తేదీ:11/11/ 2025 మంగళవారం రోజున యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామ రైతు వేదికలో బాస్కో సేవా కేంద్రం మరియు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లింగ సమానత్వం పైన ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమాన్ని ఆయాగ్రామల ప్రజలు విజయవంతం చేయాలని నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, అవగాహన కార్యక్రమానికి హాజరైన పైన పేర్కొన్న గ్రామాల వారికి మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## శ్రీనివాస్ కుటుంబానికి 10000 ఆర్థిక సహాయం

### - అందించిన సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి




**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 9:**ఇటీవల మరణించిన చల్ల మల్ల. శ్రీనివాస్ కుటుంబాన్ని సింగల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారుమాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం మాజీ ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి కోనూరు ముత్తన్న అంబటి యాదిరెడ్డి దోర్నాల శ్రీరాములు సిలువేరు లక్ష్మయ్యకోనూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యువజన సంఘం కార్యనిర్వాహన కమిటి నియామకం




**తొలి అక్షరం/మిర్యాలగూడ/నవంబర్09:** వేములపల్లి: మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం కార్యనిర్వహణ కమిటీనీ అధ్యక్షుడు పుట్టల మధు నియమించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షులుగా గుడుగుంట్ల కిరణ్, ఒంటెపాక వంశీ ప్రధాన కార్యదర్శిగా: రమణపల్లి పండు సహాయ కార్యదర్శులుగా దైద సంజయ్(లడ్డు) కోశాధికారి: మాతంగి రీగన్ సలహాదారులుగా పుట్టల నాగయ్య గుడుగుంట్ల సుందర్, పుట్టల నాగయ్య, గౌరవ సలహాదారులుగా బొంగర్ల గిరి, దైద గిరి పుట్టల అనిల్ లను నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా సాగిన సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 9:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర మండల కేంద్రంస్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు సాగాయి. కార్తిక మాసోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఆలయంలో సామూహికంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు కొనసాగుతున్నాయి.ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం పంచామృతాలతో రుద్రాభిషేకాలు నిర్వహించిన ఆలయంలో కొలువుతీరిన శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, గోమాతలకు విశేష పూజలను నిర్వహించారు. మధ్యాహ్నం వేళ భక్తులు సామూహికంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నోముకొని ఆలయంలో కొలువు దీరిన దేవతామూర్తులకు మొక్కులను చెల్లించారు. శ్రీ రామలింగేశ్వర సేవా సమితి బాధ్యులు డింగిరి శేష పవన్ కుమార్ , గందె రాజు,లెక్కల సుధాకర్ రెడ్డి, మోదుగుల రుద్ర శేఖర్ రెడ్డి,తదితరులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు

## వికర్ సెక్షన్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు బూడిద కుసుకుంట్ల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 09:** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ చివరి రోజు ప్రచారం ఆదివారం నాడు బోరబండ డివిజన్లో వికర్ సెక్షన్ లోని ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్ ,కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,ఓఎన్ఆర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీమార్గం ద్వారానే కేసులు తక్షణ పరిష్కారం




**తొలి అక్షరంమహబూబాబాద్ బ్యూరో నవంబర్ 9:** రాజీమార్గం ద్వారానే కేసులు తక్షణ పరిష్కారం జరుగుతాయని న్యాయ కోవిదులు తెలిపారు. నవంబర్ 9 న్యాయ సేవల దినోత్సవం పురస్కరించుకొని న్యాయవాదులు వినూత్నంగా న్యాయ సేవలపై ప్రచారం నిర్వహించారు. ఎక్కడైతే, ఏ సమయంలోనైతే ప్రజాసమూహం గుమిగూడి ఉంటుందో ఆ ప్రాంతంలోనే ప్రజలలో న్యాయచైతనం కల్పించాలనే ఉద్దేశంతో వాకింగ్ సెంటర్లను ఎంచుకొని అక్కడికి వెళ్లి ప్రజలలో ఉచితంగా లభించే న్యాయ సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించలని దానిలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో మిత్రావాకర్స్ అసోసియేషన్, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్, ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సదస్సులో కాలోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో కాళోజీ విగ్రహం వద్ద నిర్వహించిన సదస్సులో మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన పారాలీగల్ వాలంటీర్సు, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ మొదలైన వారితో ప్రత్యేక న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించారు. జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న సీనియర్ న్యాయవాది మిత్ర వాకర్స్ అసోసియేషన్ సభ్యులైన రవీంద్ర గుప్తా మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ అందిస్తున్న న్యాయ సేవలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా మరో సీనియర్ న్యాయవాది యాసాడి చెన్నమల్లారెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, జిల్లా కోర్టు ఫోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్యలు మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం ద్వారా న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని పేదలకు ఉచితంగా న్యాయవాదిని నియమించి తద్వారా వారు న్యాయాన్ని పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా ప్రజలకు నిత్యజీవితంలో అవసరమయ్యే చట్టాలను పరిచయం చేసి తద్వారా వారు అవసరమైనప్పుడు ఉపయోగించుకునే విధంగా వారిలో న్యాయ చైతన్యం తీసుకురావడం, లోక్ అదాలత్ ల ద్వారా ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా సత్వర పరిష్కారం చేయడం, కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా సామాజిక కుల పెద్దల సహాయంతో కేసులను పరిష్కరించడం, న్యాయ సేవల కేంద్రాల ద్వారా గ్రామాల్లో ప్రజలకు చట్టాల పట్ల న్యాయచైతన్యం కల్పించడం, కోర్టులో నిపుణులైన న్యాయవాదులచేత మీడియేషన్ సెంటర్ల ఏర్పాటు చేసి వారి ద్వారా ఇరుపక్షాల వారిని పిలిచి ఒక దగ్గర కూర్చోబెట్టి వారిద్దరిని కలిసిపోయే ప్రశాంత వాతావరణన్ని కల్పించి కేసులను రాజీచేయడం ఈనెల 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ గురించి వివరించి మీ మీ కేసులను ఆరోజు పరిష్కరించుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది. ఈసందర్భంగా వక్తలు అనేక విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మోహన్, బుర్రా శ్రీనివాస్ గౌడ్, బూరుగు శ్రీనివాస్, కటుకూరి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ బాద్యులు మల్లన్న, వాసుదేవ్, చందయ్య, ఉప్పల శ్రీనివాస్, వెంకటరెడ్డి, కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ వాలంటీర్ పిట్టల రాము, పారాలీగల్ వాలంటీర్లు, తదితడు పాల్గొన్నారు.

## కోటగుళ్ల సందర్శన - ఐఏఎస్‌ల బృందానికి అద్భుతమైన అనుభూతి

### రాతి శిల్పాలు, కాకతీయ కళా వైభవం మనసును దోచుకుందన్నారు అధికారులు





**తొలి అక్షరం/గణపురం (నవంబర్ 10):** భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఐఏఎస్ శిక్షణ బృందం ఆదివారం కాకతీయుల చారిత్రక వారసత్వాన్ని ప్రతిబింబించే కోటగుళ్లను సందర్శించింది. ఈ సందర్శన వారికి కొత్త అనుభూతిని మిగిల్చిందని వారు అభిప్రాయపడ్డారు. శిక్షణ బృందంలోని అధికారులు అనురాగ్ రంజన్, వటాస్ రాజ్, కృష్ణ ఝా, విపశయన తన్వర్, కృష్ణ సి, విశేష్ సింగ్, తుషార్ సింగ్, ఆదిత్య సింగ్, మయాంక?ండేల్వాల్, మణిమాల ఎన్,విశాల్ సింగ్, పవార్ అక్షయ్ విలాస్,రితికారాత్ తదితరులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని పూర్ణకుంభంతో స్వాగతించారు.అనంతరం ఆలయంలో స్వామివారికి సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చకులు శిక్షణ బృందంలోని అధికారులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.పూజా కార్యక్రమాల అనంతరం సీనియర్ జర్నలిస్ట్ రచయిత తాళ్లపల్లి యాదగిరి గౌడ్ వద్ద నుండి కోటగుళ్ల ఆలయ చరిత్ర, కాకతీయుల శిల్ప సంపద గురించి తెలుసుకున్నారు. రాతి నిర్మాణాల అద్భుత, శిల్పకళా వైభవం వారిని ఆకట్టుకుందని అధికారులు తెలిపారు... "కోటగుళ్లలోని రాతి కట్టడాలు, శిల్పాల సౌందర్యం అసాధారణం. ఈ ప్రదేశం కాకతీయుల శిల్పకళా ప్రావీణ్యానికి ప్రత్యక్ష సాక్ష్యం," అని బృంద సభ్యులు పేర్కొన్నారు.సుమారు గంటపాటు వారు ఆలయ ప్రాంగణంలో గడిపి,అక్కడి దృశ్యాలను ఫోటోలు, వీడియోల రూపంలో చిత్రీకరించారు.ఈ సందర్శనలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మహా (ముత్తారం డీటీ), సందీప్, ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల తిరుపతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు మిగలకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో మొంథా తుఫాన్ నష్టం అంచనాల వ్యవసాయ అధికారులు, క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.నిర్నిత నమూనా లో తుఫాన్ నష్టం అంచనా నివేదిక లు సమర్పించాలని అధికారులను ఆదేశించారు . పంచాయతీ రాజ్, ఆర్అండ్బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్ధం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

## కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా రెడ్డి గుడిని సందర్శించిన మాజీ స్పీకర్ మధుసూదనాచారి



**తొలి అక్షరం/గణపురం(నవంబర్10):** గణపురం మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం (రెడ్డి గుడి)లో కార్తీకమాస ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం జరిగే శివపార్వతి కల్యాణ మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించేందుకు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆలయాన్ని సందర్శించారు.ఆయనకు ఆలయ అర్చకులు కొలనుపాక భద్రయ్య ఘన స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, నిత్యదాతలు మోటపోతుల రవీందర్ %-% సరిత దంపతులు,మధుసూదనాచారిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ ు "కాకతీయుల చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన ఈ ఆలయాన్ని అభివృద్ధి పరచడానికి నా వంతు సహకారం అందిస్తాను. కాకతీయ వైభవాన్ని భావితరాలకు చేరవేయడం మన అందరి బాధ్యత"అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్సు జాతను జయప్రదం చేయండి

### • సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 9:** బస్సు జాతను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం పెరుగు కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం లో డిసెంబర్ 26న సిపిఐ 100 ఏళ్ల పండుగ ( సిపిఐ శతాబ్ది సభ ) జయప్రదం చేయాలన్నారు 5 లక్షల మందితో ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 26న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు శతాబ్ది సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు దేశవ్యాప్తంగా సిపిఐ శ్రేణులు హాజరవుతున్నారన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు కోరారు డిసెంబర్ 26న జరిగే సిపిఐ శతాబ్ది సభకు జయప్రదానికై మూడు బస్సు జాతాలు నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాకు ఈ జాత నవంబర్ 21, 22 తేదీలలో వస్తుందన్నారు. వందలాది వేలాదిగా ఈ జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం గత ఉందేలుగా సిపిఐ పోరాడిందన్నారు దేశంలో ఒక్క సీపీఐ పార్టీకి మాత్రమే వందేళ్ల చరిత్ర ఉందన్నారు నాటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఉద్యమాలు సలుపుతూ ఎప్పటికప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు ఉంచుతూ నిత్యం ప్రజల పక్షాన ఉద్యమిస్తున్నామన్నారు. దేశంలో డిసెంబర్ 26న జరిగే భారీ సభతో చరిత్ర లిఖించబోతున్నామని డిసెంబర్ 26న సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని ఈ ప్రాంతం నుంచి వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వరిపల్లి వెంకన్న కరణం రాజన్న చొప్పరి శేఖర్ బందు మహేందర్ జంపాల వెంకన్న సారిక శ్రీనివాస్ వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ వెలుగు శ్రవణ్ ఎండి ఫాతిమా మేక వీరన్న మాలోతు రవీందర్ బానోతు లింగ్యా నాయక్ కొమ్ము నారాయణ తూటీ వెంకటరెడ్డి చిర సత్యనారాయణ అజ్మీర వేణు జలగం ప్రవీణ్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ దశల్లో వినియోగదారుల చైతన్యం

### • వరంగల్ జోనల్ ఇన్చార్జి బి శ్రావణ్ కుమార్



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 9:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి వివిధ దశలలో వినియోగదారులలో చైతన్యం పెంచేందుకు భారత వినియోగదారుల సమాఖ్య (సిసిఐ) నిర్మాణాత్మక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నదని, దీనిలో భాగంగా సిసిఐ జోనల్, జిల్లా స్థాయిల్లో విస్తరణ చేస్తున్నదని సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రెడ్ క్రాస్ భవన్ లో సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వినియోగదారుల పక్షాన నిలబడి వారికి అండగా రూపొందించబడిన చట్టాలు బ్యూరోక్రాట్లు, వ్యాపార ఉత్పత్తిదారుల అజమాయిషితో నీరుగారిపోతున్నాయన్నారు. జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమ ప్రతినిధులకు నాయకత్వం వహిస్తున్న సిసిఐ చట్టాల రూపకల్పనలో కీలక భూమిక నిర్వహించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రాజధాని వరకు వివిధ స్థాయిలో ఉన్న వినియోగదారుల సమస్యలను గుర్తించి వారి పక్షాన పోరాడుతున్న క్రమంలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి మరింత చేయూతనిచ్చేందుకు సీసీఐ జోనల్ ఇన్చార్జిల నియామకం చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు జోన్లను ఏర్పాటు చేసి సీనియర్ వినియోగదారుల ఉద్యమ ప్రతినిధులను, సీసీఐకి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారితో ఏర్పాటుచేసిన కమిటీలను సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి ప్రకటించారు. నెలాఖరుకల్లా జిల్లా స్థాయిలో సిసిఐ ప్రతినిధుల ఎంపిక పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో సిసిసి సెక్రటరీ జనరల్ మొగిలిచర్ల సుదర్శన్, సీసీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ హరిప్రియ రెడ్డి, సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుప్రభ హత్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, రావుల రంజిత్ కుమార్, సందు ప్రవీణ్, కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి , ప్రవీణ, రంగన్న, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.**సీసీఐ జోనల్ ఇన్చార్జులు వీరే...**ఆదిలాబాద్ జోనల్ ఇన్చార్జిగా మాజీద్, వరంగల్ జోనల్ ఇన్చార్జిగా బి శ్రవణ్ కుమార్, నల్గొండ జోనల్ ఇన్చార్జిగా ఎం .యశ్వంత్ కుమార్, హైదరాబాద్ జోనల్ ఇంచార్జ్ గా ఏవి రావు, మహబూబ్ నగర్ జోనల్ ఇన్చార్జిగా అనుదివ్య లను నియమించారు.అంతర్జాతీయ వస్తు నాణ్యతకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.



# గ్రామాల్లో మహిళా సంఘాలు మరింత బలపడాలి: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి







**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 9:** వరంగల్ జిల్లాలో మండల కేంద్రంలో డీఆర్డీఏ మరియు ఎస్బీఐ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,డీఆర్డీఓ రాంరెడ్డినెక్కొండ మండల గ్రామాల్లో మహిళ సంఘాలు మరింత బలోపేతం కావాలని దొంతి మాధవరెడ్డి అన్నారు.నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మహిళలకు జూట్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమం డీఆర్డీఏ మరియు ఎస్బీఐ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని,అదే విధంగా మహిళా సంఘాల సభ్యుల సభ్యులు ప్రభుత్వ సహకారంతో కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలి అన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలైన పాలు,పెరుగు, కూరగాయలు పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని,నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా గ్రామాల్లోనే మార్కెట్ లభిస్తుందని అన్నారు.అదే విధంగా గ్రామంలోని14 మహిళా సంఘాలకు 2 కోట్ల70 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను సంఘాల సభ్యులకు అందించారు.కార్యక్రమంలో అడిషనల్ పీడీ రేణుకాదేవి,నర్సంపేట,నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్లురావుల హరీష్ రెడ్డి పాలయి శ్రీనివాస్, ఏపి ఎం , కిరణ్, పీసీసీ మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,మండలఅధ్యక్షులు బక్కి అశోక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసా ద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివమార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య,బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ దీక్షకుంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మెర్గు కుమారస్వామి, పులి నవీన్,రాంబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన భాజపా గెలుపును ఆపలేరు

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు
- బిజెపికి బ్రహ్మరథం పడుతున్న జూబ్లీహిల్స్ ఓటర్లు
- బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 09:** ఎవరెన్ని కుట్రలు చేసిన జూబ్లీహిల్స్ లో బిజెపి గెలుపును ఎవరు ఆపలేరు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు ఆయనతో పాటు షాద్ నగర్ నుండి బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వెంగల్ రావు నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బిజెపి కి ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది.రాంచందర్ రావు మాట్లాడుతూపది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ జూబ్లీహిల్స్ కి చెసేంది ఏమిలేదని అన్నారు.బిజెపి పై ప్రజల్లో ఉన్న ఆదరణ చూస్తుంటే బిజెపి గెలుపు కాయం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక ఏ మొఖం పెట్టుకొని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతారని అన్నారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పక్కన పెట్టి జూబ్లీహిల్స్ ప్రజలను మళ్లి ఓట్లు అడగడం అంటే మళ్లి మోసం చేస్తున్నారని అన్నారు.ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఇచ్చిన హామీలపై నిలదీయాలని అన్నారు.ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉండే బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత వ్యాపార రంగంలో ముందంజలో ఉండాలి" ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్‌లో దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభం**

**దర్బార్ బార్ రెస్టారెంట్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 09:** షాద్ నగర్ పట్టణంలోని సాయి బాలాజీ టౌన్షిప్ దగ్గర మహబూబ్‌నగర్ రోడ్ లో నూతనంగా నిర్మించిన దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ౹“యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి, వ్యాపార రంగంలో అడుగుపెట్టి విజయాలను సాధించాలి. ఇలాంటి సరికొత్త వ్యాపార ఆవిష్కరణలు స్థానిక అభివృద్ధికి దోహదం చేస్తాయి” అని పేర్కొన్నారు.అలాగే ఆయన, “వ్యాపారంలో క్రమశిక్షణ, నాణ్యత, కస్టమర్ నమ్మకం ఉంటే ఎవరైనా విజయవంతం కావచ్చు” అని యువతకు స్ఫూర్తిదాయకంగా సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో. షాద నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్,పలువురు ప్రజాప్రతినిధులు,వ్యాపారవేత్తలు, యువ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# అనారోగ్యులను పరామర్శించి, మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పిన గండ్ర వెంకటరమణారెడ్డి








**తొలి అక్షరం/భూపాలపల్లి (నవంబర్ 10):** భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి శనివారం అనేక మందిని పరామర్శించి తన మానవతను చాటుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి తండ్రి మాడ లక్ష్మా రెడ్డి అనారోగ్యంతో హన్మకొండ ఆజార హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా వారిని ప్రత్యక్షంగా కలసి తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తండ్రి త్వరగా కోలుకోవాలని హరీష్ రెడ్డికి ధైర్యం చెప్పారు.అలాగే రేగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ కాలికి శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతనిని పరామర్శించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇదే సందర్భంలో చిట్యాల మండలం అందుకుతండా గ్రామానికి చెందిన బొమ్మ జగదీష్, దామెరశెట్టి సురేష్, అలాగే దూత్ పల్లి గ్రామానికి చెందిన వేల్పుల సమ్మయ్య ఇటీవల మరణించగా, గండ్ర వెంకట రమణారెడ్డి వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ పరామర్శ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆయన మానవతా దృక్పథం అందరినీ ఆకట్టుకుంది.

# గేదెలను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రధాన రహదారిపై చర్చి ఆవరణలో తొర్రూర్ డిపోకు చెందిన టి ఎస్ 26 జెడ్ 0030 నెంబర్ గల ఆర్టీసీ బస్సు గేదెలను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒక గేదేకు బస్సు బలంగా ఢీకొట్టడంతో ఒక గేదే చావు బ్రతుకుల మధ్య నడిరోడ్డు మీద కొట్టుమిట్టులాడుతు మృతి చెందింది. పాడి గేదే నిండు సుడి తో ఉండడంతో గేదే మరణం స్థానికులను గ్రామస్తులను కలచివేసింది.ఈ ఘటన చూసిన గ్రామానికి చెందిన గేదెల కాపరి, యజమాని అడేపు సోములు అక్కడే సొమ్మసిల్లి పోవడంతో అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ బస్సు దూకి పరారయ్యాడు.బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్న గ్రామస్తులు,ప్రధాన రహదారిపై కాసేపు స్వల్ప ట్రాఫిక్ జామ్. గేదెలను రోజువారీగా మేత అనంతరం ఇంటికి తోలుకోస్తుండగా ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలిపారు.ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై అశోక్ ప్రమాదానికి గల వివరాలు సేకరిస్తున్నారు.

# సుమనమ్మ యాదిలో శిష్యులు,కుటుంబ సభ్యులు.!

- బూర్గుల మదిలో సుమనమ్మ..!
- ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఘన నివాళులు..
- హాజరైన పూర్వ విద్యార్థి డాక్టర్ అలోక్ అగర్వాల్,కుటుంబ సభ్యులు.





**తొలి అక్షరం/ఫరూక్ నగర్,నవంబర్ 09:** ప్రముఖ సంఘ సేవకురాలు బూర్గుల సుమన స్ఫూర్తి సంస్మరణ సభ బూర్గుల గ్రామంలోని ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుమనమ్మ పూర్వ విద్యార్థి ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ అలోక్ అగర్వాల్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు...అలాగే సుమనమ్మ కుటుంబ సభ్యులు తమ్ముడు బూర్గుల ప్రదీప్ కుమార్, అంబిక, చిన్న చెల్లెలు అరుణమ్మ,డాక్టర్ అనుపమ, బూర్గుల రామకృష్ణారావు మనుమడు లక్ష్మీకాంతం,బూర్గుల వేణుగోపాల్ రావు దంపతులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.ప్రగతి వెల్ఫేర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్యాలరీలో సుమనమ్మ ప్రగతి వెల్ఫేర్ సొసైటీ తో కలిసి చేసిన కార్యక్రమాలను ఆధ్యాంతం ఉమ్మడి బూర్గుల గ్రామ ప్రజలు తిలకించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారికి సుమనమ్మకు అతి ఇష్టమైన నువ్వుల లడ్డు,రాగి లడ్డు,పల్లి పట్టీలు,మునగాకు చెక్కలు,మినుముల,మురుకులు మరియు ఆపిల్ పండును ఇవ్వడం జరిగింది.అనంతరం డాక్టర్ అలోక్ అగర్వాల్ మాట్లాడుతూ.. నా గురువైన సుమన మేడం ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని,అభివృద్ధి నా ప్రధాన ధ్యేయమని అందరూ సుఖ సంతోషాలతో జీవించడమే మా లక్ష్యం అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మాజి ఎంఈఓ శంకర్ రాథోడ్,విశ్రాంత ఉపాధ్యాయులు సురేష్ కుమార్,బూర్గుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రీతి బాల,ఉపాధ్యాయులు,బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,అంగన్వాడి టీచర్లు,సామాజిక కార్యకర్తలు,ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/ఫరూక్ నగర్ , నవంబర్ 09:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం 57వ వసంతంలో అడుగు పెట్టిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అలాగే షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండల పరిధిలోనీ కంసాని పల్లి మాజీ సర్పంచ్ పద్మా నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శనివారం రాత్రి గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కార్యకర్తలతో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుక వేదికగా స్పందిస్తూ రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో యువకులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# నవీన్ యాదవ్ చేయి గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధికి పట్టం కడుదాం

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 09:** జూబ్లీహిల్స్ ప్రచారంలోని చివరి ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య .జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆదివారం రోజు చివరి రోజు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇతర ఎమ్మెల్యేలు,నేతలతో కలిసి జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ తో పాటు పలు డివిజన్స్ లో భారీ ర్యాలీలో పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ప్రజల సేవకు అంకితమైన బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ని అసెంబ్లీకి పంపిద్దామని,జూబ్లీహిల్స్ లో అభివృద్ధి సాధిద్దామని బీర్ల అయిలయ్య ప్రచారంలో తెలిపారు.

# ఈనెల 11న ములుగులో 'ఐక్యత పాదయాత్ర'




**తొలి అక్షరం/ములుగు నవంబర్ 09 :** 'ఏక్ భారత్ – ఆత్మ నిర్భర భారత్' నినాదంతో ఈ నెల 11న ఉదయం ములుగులో జిల్లా స్థాయి ఐక్యత పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. యువతలో దేశభక్తి, ప్రజల్లో సమైక్యతను పెంచేందుకు ఈ యాత్రను చేపట్టారు. ఉదయం 9:30 గంటలకు ఫారెస్ట్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు జరిగే ఈ పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# వలిగొండ అక్క చెల్లల చెరువుకి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం



**తొలి అక్షరం :వలిగొండ, నవంబర్, 09:** తెలంగాణ ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ భాగంగా ఈరోజు వలిగొండ అక్కచెల్లెళ్ల చెరువులో చేప పిల్లలు వదిలిన F.C.S. అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు. సోమనబోయిన సతీష్, రాస వెంకటేశం, బత్తిని సహదేవ్, కంకల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 9:** మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పూస బాలనర్సింహా పూస బాలకిషన్ అత్యంత సన్నిహితుడు రుద్రాల విక్కీ జన్మదినం సందర్భంగా జూబ్లీహిల్స్ (బోరబండ డివిజన్) లో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆలేరు శాసన సభ్యులు బీర్ల. ఐలయ్య కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలనర్సింహ జిల్లా నాయకులు పూస బాలకిషన్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం,రామన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధక్షులు కేస సాయి,మండల కోఆర్డినేటర్ కేస సందీప్, పిట్టల శివ తదితరులు పాల్గొనడం జరిగింది

# జూబ్లీహిల్స్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..

**బుల్డోజర్ సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పాలి**

**అభివృద్ధిని విస్మరించి కాలక్షేపపు మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయిపోయారు**

**షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్**

**మూడవ నెంబర్ పై నొక్కి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించిన పార్టీ శ్రేణులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 09:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలుపొంది, జూబ్లీహిల్స్ గడ్డపై మరో మారు గులాబీ జెండాను ఎగరవేస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార చివరి రోజులో భాగంగా రహమత్ నగర్ డివిజన్ లో షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన వందలాది కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా మాట్లాడారు. బుల్డోజర్ సర్కార్ ను సాగనంపేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మోసపూరిత కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. ఏ తలుపులు తట్టిన గులాబీ మాటనే వినిపిస్తుందని, ఖచ్చితంగా కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా చెప్పడం సంతోషకరమని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాట్లాడకుండా కేవలం కాలక్షేపపు మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రమిస్తున్నారని ఎద్దేవా చేశారు. గడిచిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఏనాడు కూడా జూబ్లీహిల్స్ ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుస్తారో స్పష్టంగా చెప్పలేదని, బెదిరింపులకు గురి చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ రౌడీ రాజ్యాన్ని నడిపారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కోల్పోయిందని, ఎన్ని ఎత్తుగడలు వేసిన గులాబీ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. రహమత్ నగర్ డివిజన్లో మాగంటి సునీతకు భారీ మెజార్టీ లభిస్తుందని, పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు, తీవ్రంగా శ్రమించడం అభినందనీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో పాటు షాద్నగర్ నియోజకవర్గం మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దైద రవీందర్





**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 9:** జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు జూబ్లిహిల్స్ నియోజకవర్గ పరిధిలోని రహమత్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో నవీన్ యాదవ్ ని గెలిపించాలని ప్రచారం చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వారితో పాటు నకిరేకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి,చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, చెరువుగట్టు డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, కట్టంగూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు ఆనంద్,రాజశేఖర్, నాగరాజు, మరియు జూబ్లిహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త శాంతి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయం

**• ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్**



**తొలి అక్షరంప్రొద్దుటూరు నవంబర్ 09:-** అత్యంత కరుణామయుడు కృపాశీలుడు విశ్వ కారుణ్యమూర్తి అయినా మహమ్మద్ ప్రవక్త సలుల్లా సలైహి జీవిత చరిత్ర అనే అంశాన్ని ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించి మహమ్మద్ ప్రవక్త శాంతి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక షాది మంజీల్ లో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు నగదు ప్రోత్సాహంతో పాటు బహుమతుల ప్రధానోత్సవం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన చేతుల మీదుగా మొదటి ద్వితీయ తృతీయ మరియు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత కరుణామయుడు కృపాశీల్లుడు అయిన మహమ్మద్ ప్రవక్త కురాన్ లోని అంశాలను శాంతి సందేశాలను ప్రజల హక్కుల గురించి సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేయడం మంచి పరిణామం ఉన్నారు. మహమ్మద్ ప్రవక్త ఆనాడే స్త్రీలకు సమాన హక్కు కల్పించారని వివరించారు. స్త్రీలను ఎంతో ఉన్నత స్థానంలో చూశారని ఆయన పేర్కొన్నారు. అలాంటి ఖురాన్ సందేశాన్ని విద్యార్థులలో కూడా ఆధ్యాత్మిక భావాలు కలిగించాలన్న ప్రయత్నమే క్విజ్ పోటీలు నిర్వహించడం అన్నారు. కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఈ క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులను ప్రదానం చేసిన డాక్టర్ ఎఫ్ ఎం ముక్తియర్ అహ్మద్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమీషన్ల కోసమే మేడారం జాతర పనులు కాలయాపన...

**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**

**మేడారం జాతర 70 రోజుల గడువు మాత్రమే ఉన్న ఇంకా పనులు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం..**

**పచ్చని మేడారంను ఎడారిను తలపించేలా చేశారు..**

**దుకాణాలు పెట్టుకుని బతుకుతున్న వారి జీవనోపాధి దెబ్బ కొట్టారు.**

**రైతుల పంట నష్టం కోరితే ఇంత వరకు సమాధానం లేదు. పైగా విఐపి పార్కింగ్ టాయ్లెట్స్ అంటూ ఇంకా నష్టాన్ని చేస్తున్నారు...**

**గుడి మూడు ఏకరల్లో ఉంటే .. గుడి వెనకాల 20 ఏకరాలను రైతుల నుంచి జప్తి చేసుకుని ఆలోచనలో ఉన్న ప్రభుత్వం...**

**వాటిలో ఎన్ని భవంతులు కడతారో వేచి చూడాలి...**

**ఆదివాసుల అస్తిత్వాన్ని దెబ్బ తీసే ప్రయత్నాలు చేయడం మానుకోవాలి...**

**తొలి అక్షరం/ములుగు నవంబర్ 9 :**కమిషన్ల కోసమే మేడారం జాతర పనులు కాలయాపన చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ లను బడే నాగజ్యోతి గారు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు 117 కోట్లు కేటాయించడం, ఆ పనులు ఇప్పటివరకు ప్రారంభించకపోవడం, ప్రారంభించిన పనులు నత్త నడకన సాగడం జాతర సమయానికి పనులు పూర్తి అవుతాయా లేవో అనే సందేహం ఏర్పడిందని జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. జాతర పనులు నత్తనడక నడుస్తున్నా కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిలాగా వ్యవహరించడం



సిగ్గుచేటని ఆమె అన్నారు. మేడారం జాతర 70 రోజుల గడువు మాత్రం ఉందని ఇంకా పనులు ప్రారంభం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆమె అన్నారు. జాతర అభివృద్ధి లో భాగంగా మేడారం గ్రామంలోని రోడ్డు విస్తరణ మరియు సైడ్ కలువల కై గ్రామస్థులు తమ ఇంటి ముందు ఉన్నటువంటి సేద తీర్చే నీడ పందిర్లి , చిరు వ్యపరాలకై నిర్మించుకున్న షేడ్లు తొలగించి పది రోజులు దాటినప్పడికి ఇంకా రోడ్డు - కలువ పనులు యే మాత్రం మొదలు పెట్టకుండా ఆలస్యం చేస్తూ తమ జీవనోపాధి పై దెబ్బ తీస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇల్లు రోడ్డున పడ్డట్లుగా తలపిస్తుంది, పది రోజులుగా రోడ్డు పై వచ్చి పోయే వాహనాల దుమ్ము ధూళి సరాసరి ఇంట్లోకే వచ్చి పడ్తుండడం వల్ల దారిన పోయే ప్రతివారు తమ ఇంట్లోకే తొంగి చూసే విధంగా ఉండడం వలన తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. ఇక్కడి అధివాసులు పట్ల వారి జీవన మనుగడ పట్ల అధికారులు చాలా చిన్న చూపుతో ఉన్నారని, వారి పట్ల చూపుతున్న నిర్లక్ష్యం తోరాణీ గ్రామ ప్రజల్లో ఆగ్రహాన్ని కలిగిస్తుంది. వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులకు నిలువ నీడ లేకుండా జంపన్న వాగు నుంచి గ్రామ చివరన ఉండే బస్ స్టాండ్ వరకు సుమారు 3 వందల పైగా చెట్లను తుడ్చిపెట్టేసారు. తమతో ఎలాంటి గ్రామ సభ ఏర్పాటు చేయకుండా చెట్టు పుట్ట కొట్టే అధికారం ఎవరు ఇచ్చారు అని మండిపడ్తున్నరు . తమ పై చులకన భావనను తమ ఆరాధ్య దైవం ఒక కాంట కనిపెడుతూనే ఉంటుందని , ఇలాంటి అధికారుల నిర్లక్ష్యపు తోరణీ కి మూల్యం భారీగా చెల్లించుకోవాల్సి వస్తుంది అని వాపోయారు. ప్రస్తుతం ఉన్నటువంటి పబ్లిక్ టాయ్లెట్స్ ను ఐటీడీయే షాపింగ్ కాంప్లెక్స్ లను వాడకం లోకి తీసుకుని రాకపొగ మరల మాస్టర్ ప్లాన్ లో భాగంగా గుడి వెనకాల గల ఇరువై ఒక్క ఏకరల పంట పొలాల పై ప్రభుత్వ కన్ను పడటం పై ఆదివాసీ రైతులు ఆందోళన పరుస్తోంది. మేడారం గ్రామ పరిసర ప్రాంతాల్లో జాతర ద్వారా జరిగే రైతుల రెండవ పంట నష్ట పరిహార సంగతి దేవుడెరుగు. జాతర సమయాల్లో వీఐపీ ల పార్కింగ్ కై టెంపరరీ పబ్లిక్ టాయ్లెట్స్ కై భూమి గల వారితో ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఇష్టానుసారంగా నిర్మించి , జాతర అనంతర వాటిని పుడ్చుకోడానికి అవస్తులు పడ్తున్న రైతులకు నష్టపరిహారం కూడా కలిపించే దాకలు లేవు అంటూ అధికారుల తీరు పై రుసరుసలు ఆడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, రామ సహాయం శ్రీనివాసరెడ్డి , పోగు నాగేష్, చిడం బాబురావు, శ్రీధర్ గొంది, శివరాజ్, సమ్మిరెడ్డి, కొర్నిబెల్లి శేషగిరి, సురేష్ , ఇంద్రారెడ్డి, జీడిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మాగంటి సునీతమ్మ గెలుపుకు సరిలేరు ఎవరు

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ ఏ**

**జూబ్లీహిల్స్‌లో గడపగడపకు తమదైన శైలితో విస్తృత ప్రచారం**

**షాద్ నగర్ నుంచి జూబ్లీహిల్స్ కు తరలిన గులాబీ దండు**

**బీఆర్ఎస్ విజయాన్ని బలంగా కోరుకుంటున్న ఓటర్లు**

**హైడ్రాతో పేదల ఆగం చేసిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి**

**జూబ్లీహిల్స్ ఎన్నికలపై రాష్ట్రమంతా చర్చ**

**ఏ పార్టీ గెలిస్తే మేలు జరుగుతుందో ప్రజలకు తెలుసు**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 09:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ గెలుపుకు సరిలేరు ఎవరు అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. తమదైన శైలిలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేలా గడపగడపకు బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో ఎక్కడ చూసినా భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాగంటి సున్నితమ్మను గెలిపించాలని కోరారు. షాద్ నగర్ నుంచి జూబ్లీహిల్ లో ప్రచారానికి భారీ ఎత్తున గులాబీ దండు తరలి బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, యువ నాయకుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఉప ఎన్నికల్లో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించేలా బీఆర్ఎస్ విజయం ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. **హైడ్రాతో పేదల ఆగం చేసిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి** హైడ్రా తో పేద ప్రజలను ఆగం చేసిన కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై రాష్ట్రమంతా చర్చ జరుగుతుందన్నారు. ఏ పార్టీ గెలిస్తే మేలు జరుగుతుందో ప్రజలకు తెలుసని, బీఆర్ఎస్ విజయాన్ని బలంగా ఓటర్లు కోరుకుంటున్నారన్నారు. ఏది ఏమైనా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని అన్నారు.

# సాహిత్య సుగంధాలతో పరిమళించిన కవిసమ్మేళనం

**ఘనంగా జాతీయ కవి సమ్మేళనం**

**తెలుగు కవుల సాహిత్య సవ్వడి**

**తొలి అక్షరం/నంద్యాల:**తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాలలోని శ్రీశైల హైస్కూల్ సెమినార్ హాల్ లో జాతీయ కవిసమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఉషోదయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు ధనాశి ఉషారాణి, మేనేజింగ్ డైరెక్టర్ డా.యు.వి రత్నం నేతృత్వంలో కవిసమ్మేళనాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా.గెలివి సహదేవుడు, రచయిత డా. కిషోర్ కుమార్ , బేతంచర్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియాదాసు, ప్రముఖకవి నీలకంఠమా చారి, అన్నెం శ్రీనివాసరెడ్డి, మురళీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.గెలివి సహదేవుడు మాట్లాడుతూ కవిత్వమనేది కవి గుండెల్లో నుంచి ఉప్పొంగి అక్షరరూపం దాల్చి సమాజానికి ఒక ఆయుధంలా ఉపయోగపడుతుందన్నారు. డా. మరియదాసు మాట్లాడుతూ కవిత్వం ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకురావచ్చని కవులను





సాహిత్యాన్ని కవిత్వాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఉషారాణి మాట్లాడుతూ "పసిడి నవ్వులు వెన్నెల దివ్వెలు" అనే అంశంపై అనేకమంది కవులు వివిధ జిల్లాల నుంచి పాల్గొని తమ తమ కవితలను చదివి వినిపించడం జరిగిందన్నారు. కవితా సమ్మేళనంలో ప్రముఖ కవులు తమ సాహిత్య సృజనలతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంస్థ నిర్వాహకులు కవుల సాహిత్య సేవకు గుర్తింపుగా జానపద మంజరి సేవా పురస్కారాలు, బాల చైతన్య సేవా పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కవిసమ్మేళనంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, కళాకారులు, బాలసాహితీవేత్తలు 100 మందికిపైగా పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో డా.నీలం వెంకటేశ్వర్లు, నరేంద్ర, మహమ్మద్ రఫి, శేషఫణి, మాబుబాష, కేశవమూర్తి పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పిన రామ్ గోపాల్ వర్మ



టాలీవుడ్ సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఇప్పుడు తన శివ సినిమా రీ రిలీజ్ ప్రమోషన్లలో బిజి బిజీగా ఉంటున్నాడు. అక్కినేని నాగార్జునను స్టార్ హీరోగా మార్చేసిన ఈ సినిమా నవంబర్ 14న మళ్లీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ మేరకు నాగార్జునతో పాటు డైరెక్టర్ ఆర్జీవీ కూడా ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. ఇక టాలీవుడ్ హీరోలు కూడా శివ-4%ఎ% సినిమా రిలీజ్ ను పురస్కరించుకుని ఆల్ ద బెస్ట్ చెప్తూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ప్రభాస్, మహేష్ బాబు, అల్లు అర్జున్ తదితర స్టార్ హీరోలు ఇప్పటికే వీడియోలు వదిలారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా శివ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ ఒక వీడియోను పంచుకున్నారు. 'శివ సినిమా చూసి నేను పూర్తిగా ఆశ్చర్యపోయాను. అది సినిమా కాదు. ఒక విప్లవం. ఒక ట్రెండ్ సెట్టర్. శివ తెలుగు సినిమాకు కొత్త నిర్వచనం చెప్పింది. ఒక కొత్త ఒరవడికి నాంది పలికింది. ఆ సైకిల్ చైన్ సీన్ అయితే ఇప్పటికీ జనాల మనసుల్లో అలాగే నిలిచిపోయింది. నాగార్జున ఇంటెన్స్ యాక్టింగ్, ఎనర్జీ ఫెంటాస్టిక్. అమల, రఘువరన్.. ప్రతి ఒక్కరూ ప్రతి ఫ్రేమ్‌కి ప్రాణం పోశారు. ఈ మూవీ రీ-రిలీజ్ అవుతుందని తెలిసి సంతోషించాను. నేటి తరానికి ఈ సినిమా గురించి తెలుసుకోవాలి. ఇదో టైమ్ లెస్ ఫిల్మ్.. రామ్ గోపాల్ వర్మ విజన్, కెమెరా యాంగిల్స్ చాలా కొత్తగా అనిపించాయి. ఈ యువ దర్శకుడు, తెలుగు సినిమా భవిష్యత్ అని అనిపించింది. హ్యాట్సాఫ్ టు రామ్ గోపాల్ వర్మ.. తెలుగు సినిమా ఉన్నంత కాలం శివ, చిరంజీవిలా చిరకాలం ఉంటుంది..' అంటూ విషెస్ చెప్పారు చిరంజీవి. ఇప్పుడు ఇదే వీడియోపై డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. చిరంజీవి వీడియోను ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేసిన ఆర్జీవీ.. 'థ్యాంక్యూ చిరంజీవి గారు.. ఈ సందర్భంగా మీకు క్షమాపణలు చెబుతున్నా.. అనుకోకుండా నా మాటలు, చేతలు మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించండి.. మీ పెద్ద మనసుకి థ్యాంక్స్' అంటూ రాసుకొచ్చాడు.కాగా గతంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవిలను ఉద్దేశిస్తూ పలు సెటైర్లే వేశారు రామ్ గోపాల్ వర్మ. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పై తరచూ విమర్శనాస్త్రాలు సంధించారు. అయితే ఇవేవీ మనసులో పెట్టుకోకుండా శివ రీ రిలీజ్ నేపథ్యంలో చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెబుతూ వీడియో రిలీజ్ చేశారు చిరంజీవి. ఈ నేపథ్యంలో చిరంజీవికి క్షమాపణలు చెప్పాడు రామ్ గోపాల్ వర్మ.

# ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో




టాలీవుడ్‌లో ఘట్టమనేని ఫ్యామిలీకి ప్రత్యేక గుర్తింపు ఉన్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని ప్రస్తుతం మహేష్ బాబు కొనసాగిస్తుండగా, ఇప్పుడు ఆ కుటుంబం నుంచి మరో వారసుడు సినీ రంగంలో అడుగుపెడుతున్నారు. మహేష్ బాబు అన్నయ్య, దివంగత రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.ఆదివారం ఈ కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు. సీనియర్ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో, %ూ%. కిరణ్ నిర్మాణంలో 'చందమామ కథలు పిక్చర్స్' అనే కొత్త బ్యానర్ పై ఈ చిత్రం తెరకెక్కనుంది. '%=శ%100' వంటి రా రస్టిక్ చిత్రంతో గుర్తింపు పొందిన దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారుసినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పోస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో తిరుపతి విజువల్స్ ఉండటంతో ఈ కథ ఆ ప్రాంతం చుట్టూ తిరుగుతుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. జయకృష్ణ లుక్ కూడా ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు కొడుకు గౌతమ్ సినీ ఎంట్రీ ఎప్పుడన్న దానిపై అభిమానులు ఎదురుచూస్తున్న తరుణంలో, ఆయన మేనల్లుడు జయకృష్ణ ముందుగా హీరోగా రంగప్రవేశం చేయడం ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌గా మారింది.జయకృష్ణ తండ్రి రమేష్ బాబు కూడా గతంలో అనేక చిత్రాల్లో హీరోగా నటించి మంచి గుర్తింపు పొందారు. ఆయన 2022లో మరణించారు. ఇప్పుడు ఆయన కుమారుడు ఘట్టమనేని వారసత్వాన్ని కొనసాగించబోతుండగా, ఈ కొత్త హీరోపై ఘట్టమనేని అభిమానులంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు.కాగా, అజయ్ భూపతి ఆర్ఎక్స్ 100 సినిమాతో దర్శకుడిగా పరిచయమై,ఈ సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు . రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాతో అజయ్ ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆ తర్వాత చిన్న గ్యాప్ తీసుకున్న అజయ్ భూపతి మహాసముద్రం అనే సినిమా చేసిన ఆశించినంత ఫలితం ఇవ్వలేదు. ఆతర్వాత మంగళవారం అనే సినిమాతో మరో విజయాన్ని అందుకున్నాడు. అజయ్ తెరకెక్కించిన ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా నటించింది. ఇక ఇప్పుడు జయకృష్ణను హీరోగా పెట్టి సినిమా చేస్తుండగా, ఈ సినిమాకు శ్రీనివాస మంగాపురం అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తుంది. త్వరలో దీని పై అధికారిక ప్రకటన విడుదల కానుందని అంటున్నారు

# ఆ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే



టాలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయంతో ఎంతో మంది మదిని దోచుకునే ఈ చిన్నది, తాజాగా చీరలో తన అదంతో అందరి మనసు దోచుకుంటుంది . ట్రెడిషనల్ లుక్‌లో తనక్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన చాలా తక్కువ సమయంలోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా ఫ్లాప్, హిట్స్‌తో సంబంధం లేకుండా వరసగా ఆఫర్స్ అందుకుంటూ, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోతుంది.అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన చాలా తక్కువ సమయంలోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా ఫ్లాప్, హిట్స్‌తో సంబంధం లేకుండా వరసగా ఆఫర్స్ అందుకుంటూ, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోతుంది.ఇక పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎట్రీ ఇచ్చిన ఈ చిన్నది. మొదటి సినిమాతోనే తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.అంతే కాకుండా తన డ్యాన్స్ , నటనతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు అవాశాలు క్యూ కట్టాయనే చెప్పాలి. దీంతో వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా సత్తా చాటింది.ఇక పెళ్లి సరడమూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎట్రీ ఇచ్చిన ఈ చిన్నది. మొదటి సినిమాతోనే తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.అంతే కాకుండా తన డ్యాన్స్ , నటనతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు అవకాశాలు క్యూ కట్టాయనే చెప్పాలి. దీంతో వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ క్రేజీ ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ ధమాకా సినిమాలో నటించి, ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక దీని తర్వాత స్కంద, గుంటూరు కారం ఇలా చాలా సినిమాల్లో నటించడమే కాకుండా పుష్ప2లో స్పెషల్ సాంగ్‌తో అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు తన గ్లామర్, డ్యాన్స్‌తో అదరగొట్టిందనే చెప్పాలిఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ ధమాకా సినిమాలో నటించి, ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక దీని తర్వాత స్కంద, గుంటూరు కారం ఇలా చాలా సినిమాల్లో నటించడమే కాకుండా పుష్ప2లో స్పెషల్ సాంగ్‌తో అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు తన గ్లామర్, డ్యాన్స్‌తో అదరగొట్టిందనే చెప్పాలి.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ తన అభిమానులు ఎంటర్టైన్ చేస్తుంటుంది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ తన అభిమానులు ఎంటర్టైన్ చేస్తుంటుంది.అయితే తాజాగా ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్టైలిష్ లుక్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా చీరకట్టుల చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అయితే తాజాగా ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్టైలిష్ లుక్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా చీరకట్టుల చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి

# ఆ సినిమాతో నా చదువు ఆపేయాల్సి వచ్చింది

ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యింది. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటనతో కట్టిపడేసింది ఈ వయ్యారి.ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యింది. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటనతో కట్టిపడేసింది.ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యిందినేతీ. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటన తో కట్టిపడేసింది.కానీ అనుపమకు అనుకున్నంతగా సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాల్లో నటించిన అనుపమకు.. స్టార్ హీరోల సినిమాల్లో మాత్రం ఛాన్స్ రాలేదు. 2015లో 'ప్రేమమ్' సినిమాతో ఆమె సినీరంగుల జీవితాన్ని ప్రారంభించింది. ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది.కానీ అనుపమకు అనుకున్నంతగా సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాల్లో నటించిన అనుపమకు.. స్టార్ హీరోల సినిమాల్లో మాత్రం ఛాన్స్ రాలేదు. 2015లో 'ప్రేమమ్' సినిమాతో ఆమె సినీరంగుల జీవితాన్ని ప్రారంభించింది. ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది.ఆ తర్వాత తెలుగులో శతమానం భవతి సినిమాతో కథానాయికగా పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారింది.ఆ తర్వాత తెలుగులో శతమానం భవతి సినిమాతో కథానాయికగా పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారింది.అనుపమ పరమేశ్వరన్ కేవలం 19 సంవత్సరాల వయసులోనే హీరోయిన్ అయ్యింది. మలయాళ 'ప్రేమమ్' ఆమె జీవితాన్ని మార్చేసింది. ఈ సినిమాలో కనిపించింది కాసేపు మాత్రమే అయినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించింది.అనుపమ పరమేశ్వరన్ కేవలం 19 సంవత్సరాల వయసులోనే హీరోయిన్ అయ్యింది. మలయాళ 'ప్రేమమ్' ఆమె జీవితాన్ని మార్చేసింది. ఈ సినిమాలో కనిపించింది కాసేపు మాత్రమే అయినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించింది.ప్రేమమ్ సినిమా తర్వాత అనుపమకు వరుస ఆఫర్స్ రావడంతో కాలేజీ చదువును సగంలోనే వదిలేయాల్సి వచ్చింది. అనుపమకు సినిమా అంటే చాలా ఆసక్తి ఉండేది. ఆమె 'మణియరళియే అశోకన్' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది.ప్రేమమ్ సినిమా తర్వాత అనుపమకు వరుస ఆఫర్స్ రావడంతో కాలేజీ చదువును సగంలోనే వదిలేయాల్సి వచ్చింది. అనుపమకు సినిమా అంటే చాలా ఆసక్తి ఉండేది. ఆమె 'మణియరళియే అశోకన్' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది.



# సారీ సార్ నేను ఇంటికి వెళ్ళిపోతా



బిగ్ బాస్ సీజన్ 9 నుంచి ఊహించని ఎలిమినేషన్స్ జరుగుతున్నాయి. హౌస్ నుంచి ఇప్పటికే చాలా మంది ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చారు. ఇక గతవారం హౌస్ నుంచి దివ్వెల మాధురి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చిన విషయం తెలిసిందే.. ఇక ఈ వారం ఏకంగా డబుల్ ఎలిమినేషన్ జరగనుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే నిన్నటి ఎపిసోడ్ లో ఊహించని సంఘటన జరిగింది.. హౌస్ నుంచి రాము రాథోడ్ సెల్ఫ్ ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చాడు. హౌస్ లో ఉండలేకపోతున్నా.. ఒంటరిగా ఫీల్ అవుతున్నా అని ఎమోషనల్ అయ్యాడు రాము రాథోడ్. నాగార్జున ఎంత బ్రతిమిలాడినా కూడా.. నేను ఉండలేనంటూ బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేశాడు రాము రాథోడ్. అయితే వెళ్తూ వెళ్తూ పాట పాడి అందరూ ఎమోషనల్ అయ్యేలా చేశాడు రాము రాథోడ్.బాలయ్యకు లవర్‌గా, తల్లిగా నటించిన యంగ్ హీరోయిన్ ఎవరో తెలుసా.?నాగార్జున రామును హౌస్ లో ఉంచడానికి చాలా ప్రయత్నించాడు. అయినా కూడా రాము వినలేదు.. ఉండలేను సార్.. మా అమ్మ, నాన్న గుర్తొస్తున్నారు సార్ అంటూ ఎమోషనల్ అయ్యాడు రాము రాథోడ్. రాముని కన్విన్స్ చేయడానికి చాలాసేపు ప్రయత్నించారు నాగార్జున. అయితే రాము ఎంత చెప్పినా కూడా వెళ్తానని తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఇంటిని బాగా మిస్ అవుతున్నావా? ఇంటికి వెళ్లిపోదాం అనుకుంటున్నావా? అని అడిగారు నాగార్జున. అవును సార్.. వెళ్లిపోదాం అనుకుంటున్నా అని రాము ఆన్సర్ ఇచ్చారు. 7/జీ బృందావన్ కాలనీ సీక్వెల్‌లో హీరోయిన్ ఈమేనా..! అందం అదిరిపోయిందిగా.ఇప్పుడే వెళ్ళిపోతావా.? అని నాగ్ అడగ్గా.. వెళ్తా సార్.. ఇప్పుడు వెళ్లమంటే ఇప్పుడే వెళ్లిపోతా.. అని చెప్పాడు రాము. సార్.. మాటకంటే కూడా నాకు పాటే ఇష్టం. నా మాటల్లో చెప్పాలనుకున్న భావాన్ని పాటలో చెప్తాను. ఓ నాలుగు లైన్‌లు పాడి వినిపిస్తాను అని చెప్పాడు రాము. పాడు రామూ.. పాడు.. మేమంతా వెయిట్ చేస్తున్నాం.. అని అన్నారు నాగ్. దాంతో తిన్నాతీరంబడుతలే.. కూర్చొన్నా తీరంబడుతలే.. ఏడున్నా తీరంబడుతలే.. అంటూ ఎమోషనల్‌గా పాట పాడి వినిపించాడు రాము. దాంతో అందరూ ఎమోషనల్ అయ్యారు. ఆతరువాత రామును హౌస్ నుంచి బయటకు పంపారు. బిగ్ బాస్ స్టేజ్ పైకి వచ్చిన తర్వాత కూడా రాము పెద్దగా ఎవరితోనూ మాట్లాడలేదు. ఇక రాము రాథోడ్ ఒక వారానికి రెమ్యునరేషన్‌గా రూ. 2లక్షల వరకు తీసుకున్నట్లు టాక్ ఉంది.. మొత్తంగా రాము 9 వారాలు హౌస్ లో ఉన్నాడు. దాంతో మొత్తంగా రూ. 18 లక్షలు అందుకున్నట్లు తెలుస్తోంది.

# స్టార్ హీరోలు లేరు స్పెషల్ సాంగ్స్ లేవు దేశంలోనే దుమ్మురేపిన వెబ్ సిరీస్



కొత్త కొత్త సినిమాలు, రకరకాల భాషల్లో అందుబాటులో ఉన్నాయి. అలాగే తెలుగులో డబ్ అవుతున్న సినిమాలు కూడా పదుల సంఖ్యలో ఉన్నాయి. ఓటీటీలో సూపర్ హిట్ సినిమాలతో పాటు అదిరిపోయే వెబ్ సిరీస్ లు కూడా ప్రేక్షకులను అలరిస్తున్నాయి. థియేటర్స్ లో విడుదలైన సినిమాలు నెల రోజులకు ఓటీటీల్లో విడుదలై పేక్షకులను అలరిస్తున్నాయి. ఇక సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తుంటే.. వెబ్ సిరీస్ లు కూడా ఓటీటీల్లో అదరగొడుతున్నాయి. ఓటీటీలో ఇప్పటికే చాలా వెబ్ సిరీస్ లు ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. స్టార్ హీరోలు కూడా వెబ్ సిరీస్ ల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకునే వెబ్ సిరీస్ మాత్రం చాలా డిఫరెంట్.బాలయ్యకు లవర్‌గా, తల్లిగా నటించిన యంగ్ హీరోయిన్ ఎవరో తెలుసా.ఇండియాలోనే ఎక్కువ మంది చూసిన సిరీస్ ఇది. ఈ వెబ్ సిరీస్ లో పెద్ద పెద్ద స్టార్స్ లేరు.. కానీ ఓటీటీలో టాప్ లో ఉంది ఈ సిరీస్. ఇంతకూ అది ఏంటంటే.. ఈ వెబ్ సిరీస్ ఓ కోర్టు డ్రామా.. ఎపిసోడ్ ఎపిసోడ్ కు ఊహించని ట్విస్ట్ లు ప్రేక్షకులు సీట్ ఎడ్జ్ పై కూర్చోబెడతాయి. 2025లో ఇండియాలో ఎక్కువ పేక్షకులు చూసిన సిరీస్ గా నయా రికార్డ్ క్రియేట్ చేసింది ఈ సినిమా. ఈ వెబ్ సిరీస్ ఏకంగా 27.7 మిలియన్ల యూనిక్ యూజర్లతో టాప్ ప్లేస్ లో చోటు సంపాదించుకుంది. ఇంతకూ ఈ వెబ్ సిరీస్ ఎదో కాదు.బాలీవుడ్ లో తెరకెక్కిన క్రిమినల్ జస్టిస్: ఎ ఫ్యామిలీ మ్యాటర్. ఈ సిరీస్ లో పంకజ్ త్రిపాఠీ ప్రధాన పాత్రలో నటించారు. ఓర్మాక్స్ మీడియా టాప్ 50 స్ట్రీమింగ్ ఒరిజినల్స్ లిస్ట్ లో క్రిమినల్ జస్టిస్ టాప్ లో ఉంది. ఈ కోర్టు డ్రామా 27.7 మిలియన్ల యూనిక్ యూజర్లను ఆకట్టుకుంది. ఈ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇప్పటికీ ఈ వెబ్ సిరీస్ ను ప్రేక్షకులు ఆసక్తిగా వీక్షిస్తున్నారు. తెలుగులోనూ ఈ సిరీస్ అందుబాటులో ఉంది. ఈ సిరీస్ తర్వాత పంచాయత్ సీజన్ 4' 23.8 మిలియన్ల యూజర్లతో, బాబీ డియోల్ నటించిన ఏక్ బద్నామ్ సీజన్ 3 పార్ట్ 2' 27.1 మిలియన్ల వ్యూయర్స్ తో టాప్ లో ఉన్నాయి.